క్లుప్తంగా

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వాసుదేవరెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బద్దం వాసుదేవరెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన పలువురు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు



వ్రతంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రత కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, గోదాదేవిమాత పల్లకి సేవను నిర్వహించారు. గోపిచార్యులు సత్యనారాయణస్వామి వ్రతం కథలు, మహిమను వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, మిర్యాల వెంకటయ్య, నర్సింహ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డికి ఘన నివాళి



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆలేరురూరల్ : పట్టణంలో కట్కూరి రామచంద్రారెడ్డి 42వ వర్ధంతిని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహానికి పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కొల్లూరి రాజయ్య, జంగమ్మ, కృష్ణ, పేరపు రాములు, వెంకటేష్, స్వామి, సోమలింగం, తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ భవనంలో కోర్టు ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు

యాదగిరిగుట్ట : పట్టణంలోని బీసీ హాస్టల్ భవనంలో నూతన కోర్టును ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాదులు గుడ్ల స్వామి, రాజిరెడ్డి, శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ విషయాన్ని అదనపు కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు వెల్లడించారు. గుట్ట పట్టణంలో మంజూరైన కోర్టు భవనాన్ని బీసీ హాస్టల్‌లో ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. సమావేశంలో న్యాయవాదులు రమేష్, కిరణ్‌కుమార్, డప్పు వీరస్వామి, సంతోష, నవిత తదితరులున్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

మోత్కూరు : తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శనివారం స్థానిక కార్యాలయంలో మోత్కూరు ఎస్టీఓ టి.కౌసల్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ అధ్యక్షుడు బి.యాదిరెడ్డి, కార్యదర్శి ఆకవరం వల్లభాయ్, నాయకులు రాంరెడ్డి, యాదగిరి, మనోహరాచారి, భిక్షం, బి.వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, భాస్కరాచారి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) క్యాలెండర్‌ను శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి గవ్వా జ్యోతి, హెచ్‌ఎం కొమిరెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం సంఘాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు సప్పిడి సీనారెడ్డి, పెద్దిరెడ్డి శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డి, వేణు, రమేష్, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

పేద వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట : ప్రజా పాలనలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



బీబీనగర్ : గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

రాజాపేట : పేద వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని కొండ్రెడ్డిచెర్వు, పుట్టగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తుందని, ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీఓ దినకర్, సర్పంచులు మాడోతు దేవిరాములునాయక్, చెరుకు విజయకనకయ్య, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత జిరాక్స్‌సెంటర్ ప్రారంభం..

మండలంలోని పుట్టగూడెం గ్రామంలో శనివారం గ్రామస్తుల కోసం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రాంజీనాయక్ ఏర్పాటు చేసిన ఉచిత జిరాక్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయకులు కాలె సుమలత, మన్యానాయక్, యాదేష్, రవీంద్రనాయక్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే బీర్ల

బొమ్మలరామారం : కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మైలారం, నాయకునితండా, యావపూర్‌తండాలో శనివారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డి, మండల నోడల్ అధికారి జ్యోతికుమార్, ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాలిని, సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్, కళ్యాణి, ఎంపీటీసీ ఏర్వ హేమంత్‌రెడ్డి, నాయకులు బండ వెంకటేష్, మాదిరెడ్డి ముకుంద్‌రెడ్డి, శ్యామల్‌రెడ్డి, బుడుమ శ్రీశైలం, సురేష్, గిరిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్ : మూసీ కాల్వల అనుసంధానంతో నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగస్వాములై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. బస్వాపురం బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సబ్బురు బీరుమల్లయ్య, ఎంపీటీసీ సామల వెంకటేష్, కొండల్‌రెడ్డి, ఉడత శారదఆంజనేయులు, మట్ట పారిజాత, గుగులోత్ సుజాత గోవర్ధన్, సర్పంచ్‌లు చిందం మల్లికార్జున, బోయిని పాండు, కడమంచి ప్రభాకర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నానం పద్మకృష్ణ, పక్కీరు కొండల్‌రెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఆర్‌ఐ భద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆశీర్వదించడంతోనే ప్రజా పాలన : ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్ : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించడంతోనే ప్రజా పాలన నేడు జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపురం, రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల వద్దకే వచ్చి సంక్షేమ పథకాలను అందించేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీచైర్మన్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, డీఆర్‌డీఈ నాగిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, సర్పంచ్‌లు రవికుమార్, స్వప్న, నాయకులు శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్, కమిషనర్



వలిగొండ : ప్రజా పాలనలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ రమేష్



భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న అధికారులు

భువనగిరి : పట్టణంలోని 22, 31, 32, 33వార్డుల్లో శనివారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ అమరేందర్ పాల్గొని దరఖాస్తుల దారులకు సందేహాలను నివృత్తి చేసి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని కాచారం, సాదువెల్లి గ్రామాల్లో శనివారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్తగూడెం, లింగవారిగూడెం, గంగమూలతండా, పల్లగట్టుతండా గ్రామాల్లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు దోనూరి సుశీల, చంద్రశేఖర్‌రెడ్డి, కత్తుల సురేష్, సునీత, విజయ తదితరులున్నారు.

మోటకొండూర్ : మండలంలోని చామాపూర్, కొండాపూరం గ్రామాల్లో శనివారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు గీత, కొప్పుల మమతశ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ, తూర్పుగూడెం గ్రామాల్లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ సలీం, సర్పంచ్ వంగాల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని సాయినగర్‌లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచ్ గొని శోభదాస్‌గౌడ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలోని 13వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలనలో మొత్తం 6338 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

చౌటుప్పల్ : ప్రజా పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం పట్టణంలోని 19, 20వ వార్డుల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండీ. బాబాషరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో..

ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నకొండూరు, పీపల్‌పహాడ్, ఎనగండితండాలో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సర్పంచ్‌లు బక్క స్వప్న, చీరిక రాణి, నర్సింహానాయక్, ఎంపీటీసీలు చెన్నబోయిన వెంకటేశం, దోసపాటి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని బీసీ సంక్షేమ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ప్రజా పాలన నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాన్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని పొడిచేడులో నిర్వహించిన ప్రజా పాలనలో వారు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీఓ రవూఫ్‌అలీ, సర్పంచ్ పేలపూడి మధు, ఎంపీటీసీ దీటి సంధ్యారాణి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కొప్పు వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి కె.స్వప్న, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చిందం కిరణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పేలపూడి సత్యనారాయణచౌదరి పాల్గొన్నారు.

వలిగొండ : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని రెడ్లరేపాక, కొచెన్నపల్లి, దుప్పల్లి, నరసాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు రేపాక అరుంధతి, కొమురెల్లి రామాబాలకృష్ణారెడ్డి, గాదగోని శోభారాణి వెంకటయ్య, కావటి మత్స్యగిరి, ఎంపీటీసీలు నోముల మల్లేష్, పలుసం అండాలు నర్సింహ, మండల ప్రత్యేక అధికారి శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేదారీశ్వర్, ఆర్‌ఐ మనోహర్, కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : కప్రాయపల్లిలో .. ముగిసిన ప్రజా పాలన గ్రామసభలు

ఆత్మకూరు(ఎం) : మండలంలో ప్రజా పాలన గ్రామసభలు శనివారంతో ముగిశాయి. చివరి రోజైన శనివారం మండలంలోని కప్రాయపల్లి, తుక్కాపురం, రాఘవాపురం, పుల్లాయిగూడెంలో ప్రజా పాలన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సామ వరలక్ష్మి, దయ్యాల రాజు, దొండ కమలమ్మ, పెసరు గిరిజ, తహసీల్దార్ పార్థసింహారెడ్డి, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఆర్‌ఐ మల్లిఖార్జున్ రావు, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలో ప్రజా పాలన గ్రామసభలు శనివారం ముగిశాయి. చివరిరోజు మండలంలోని దయ్యంబండతండా, కోనపురం, వెంకటాపురం, వేల్పుల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి జూనుకుల శ్యామ్‌సుందర్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, గుడిపాటి వాణిశ్రీ,అమరసింహారెడ్డి, పసుల అండాలు, లలితాశ్రీనివాస్, తహసీల్దార్ దేశనాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓ తులసికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

రామన్నపేట : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ అందజేస్తామని మండల పర్యవేక్షకురాలు రమణి, తహసీల్దార్ లాల్‌బహదూర్ తెలిపారు. శనివారం మండలంలోని పల్లివాడలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కడమంచి సంధ్య, ఉపసర్పంచ్ కల్లూరి నగేష్, ఏఈఓ ప్రశాంత్‌రెడ్డి, వార్డుసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : దరఖాస్తు అందిస్తున్న గ్రామస్తులు, యెల్లంల సంజీవరెడ్డి



మోత్కూరు : పొడిచేడులో ప్రజా పాలన నిర్వహిస్తున్న అధికారులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం ప్రజాపాలనలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. సంవత్సరాల క్రితం ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌లో గట్టుప్పల్‌కు బదులుగా చౌ టుప్పల్‌గా ప్రకటించడంతో పట్టణంలోని చాలా సర్వే నంబర్లలోని రైతుల పట్టా భూములు వక్ఫ్ జా బితాలో చేరాయని, తక్షణమే గెజిట్‌ను సవరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. చిన్నకొండూర్ రోడ్డులో డబుల్‌రోడ్డు విస్తరణలో ఇళ్లు కో ల్పోతున్న బాధితులకు పరిహారం అందజేయాలన్నారు.

జిల్లా జడ్జికి సన్మానం

భువనగిరి క్రైం : జిల్లాకు నూతన జడ్జిగా వచ్చిన జయరాజును ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి కోర్టులో సన్మానించారు. అనంతరం రాజ్యాంగం- ప్రజలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్ సావనీర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగారం అంజయ్య, చింతల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తడక మోహన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోదా వెంకటేశ్వర్లుగౌడ్, బర్ల డేవిడ్, జెల్లా రమేష్, స్వాతి, బాలగోని రాజశేఖర్, స్వామి, శ్రీశైలం, సత్తయ్య, జంగయ్య, కిరణ్, చింతల రాజు తదితరులు ఉన్నారు.

అనాథాశ్రమానికి వృద్ధుడి తరలింపు

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన అనాథ వృద్ధుడు కడవెరుగు లక్ష్మీనారాయణను గ్రామస్తులు శనివారం అనాథాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచపల్లి రాజు, మాజీ సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి అశోక్‌గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణకు అవసరమయ్యే సామగ్రిని అందజేసి యాదగిరిగుట్టలోని రాయగిరికి చెందిన సహృదయ అనాథ ఆశ్రమంలో చేర్పించారు.

తరగతులను జయప్రదం చేయాలి

వలిగొండ : చౌటుప్పల్ పట్టణంలో ఈనెల 9,10 తేదీల్లో నిర్వహించే సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శనివారం మండల కేంద్రంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మామిడి వెంకట్‌రెడ్డి, మెరుగు వెంకటేశం, కలుకూరి రామచందర్, కందడి సత్తిరెడ్డి, గర్దాసు నరసింహ, మురారిశెట్టి కృష్ణమూర్తి, దండం నర్సిరెడ్డి, రవి, పెద్దస్వామి పాల్గొన్నారు.

శబరిమలకు వెళ్లిన అయ్యప్ప మాలధారులు



భూదాన్‌పోచంపల్లి : శబరికి వెళ్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం నుంచి శనివారం గురుస్వామి కీర్తి సంజీవ ఆధ్వర్యంలో పలువురు అయ్యప్పభక్తులు ఇరుముడి ధరించి శబరికి బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు ఆలయంలో మాలధారులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పమాలధారులు ఆడెపు అరవింద్, కాటేపల్లి వెంకటేశ్, కారింగు మనీష్, గ్యార సందీప్, విక్రమ్ ఉన్నారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు మండల దీక్ష పూర్తి చేసుకుని స్థానిక ఆలయంలో ఇరుముడులు శనివారం శబరిమలకు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో అయ్యప్ప గురుస్వాములు బత్తిని సత్యనారాయణ, నంగునూరి వెంకటేష్, స్వాములు ఉచ్చంతల రాజు, గుంటి నరేష్, నంగునూరి శివ, గ్రామస్తులు లంకోజు వెంకటేశం, బొంత సుధాకర్, సామల రమేష్, గంగు రాజిరెడ్డి, నంగునూరు మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు



భువనగిరి : భోగి మంటల వద్ద విద్యార్థినులు




భువనగిరి : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీనవభారత్ డిగ్రీ కళాశాలలో శనివారం ట్రెడిషనల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ముస్తాబై ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుకుమార్, వైస్‌ప్రిన్సిపల్ ఎల్లేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని మాతృశ్రీ డిగ్రీ కళాశాల చైర్మన్ వి.సుకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా భోగి మంటలు వేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాశ్చాత్య విష సంస్కృతి మోజులో పడొద్దన్నారు. ఉపాధి కోసం ఏ దేశానికి వెళ్లినా మన దేశ సంస్కృతిని విడనాడవద్దని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.శ్రావణి, ప్రిన్సిపల్ బి.మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చౌటుప్పల్ : పట్టణంలోని అమ్మానాన్న అనాథాశ్రమ ప్రాంగణంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీసోమనాథ జ్యోతిర్లింగేశ్వరస్వామి దేవాలయానికి శనివారం ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు శంకర్ భూమిపూజ చేశారు.

పాఠశాలలో వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని అల్లందేవిచెర్వు ప్రభుత్వ పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు, జ్యూస్ ప్యాకెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, రామారాజు, సాయి, పరిశ్రమ ప్రతినిధులు ఉన్నారు.

అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ



రాజాపేటలో అయోధ్య అక్షింతల పంపిణీలో పాల్గొన్న రామభక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని పద్మశాలీకాలనీలో, దుబ్బాక గ్రామంలో శనివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. స్థానిక ఆంజనేయస్వామి, సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో పూజల అనంతరం అక్షింతల కళశాలను ఊరేగించారు. ఇంటింటికి అక్షింతలతో పాటు శ్రీరాముడి ప్రతిమ, ఆలయం ఫొటో, ఆహ్వానపత్రికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, నిత్యానందం, మామిళ్లపల్లి ధీరజ్, వంశీ, వెంకట్, నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని జాల గ్రామంలో అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రామభక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా రామభక్తులు, ఆర్‌ఎస్‌ఎస్, హనుమాన్ భక్తులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు బృందాలుగా ఏర్పడి కళశాలను ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామి, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలకు అక్షింతలు, ఆహ్వాన కరపత్రాలు, చిత్రపటం, ధ్వజాలను పంపిణీ చేశారు.

గుండాల : మండలంలోని రామారంలో అయోధ్య రాముడి అంక్షితలను భక్తులు శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు బబ్బూరి నర్సయ్య, రోశిరెడ్డి, పద్మారెడ్డి, నరేష్‌రెడ్డి, ఓంకార్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని లచ్చమగూడెం గ్రామంలో శ్రీసీతారామాంజనేయ భక్త బృందం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాశం వెంకట్‌రెడ్డి, జక్కలి ఐలయ్య, విక్రమ్, రాజు, సాగర్ల లింగయ్య, పగిళ్ల లక్ష్మయ్య, ముత్తయ్య, శేఖర్, జంగయ్య, భిక్షం ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చొల్లేరు గ్రామంలో శనివారం జెడ్పీటీసీ తోటకూరి అనురాధ ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అక్షింతలను ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, ఉపసర్పంచ్ బాబు, శ్రీను, చిన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో శనివారం అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షింతలను గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, మాజీ సర్పంచ్ బీసు చందర్‌గౌడ్, గ్రామస్తులు బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ, భాస్కర్, వెంకటేశ్వర్లు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : అయోధ్య అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న జెడ్పీటీసీ అనురాధ



రామన్నపేట : దుబ్బాకలో అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం) : అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు



సంస్థాన్ నారాయణపురం : అక్షింతల పంపిణీలో పాల్గొన్న భక్తులు